


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

బుధవారం| 27 ఆగస్టు 2025

పేజీలు 8


# కర్నూలు జిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సమితి



పాలకవర్గ సభ్యులకు, పాల సొసైటి అధ్యక్షులకు పాల ఉత్పత్తిదారులకు, పాల వినియోగదారులకు, కార్మిక సోదరులకు వినాయక చవితి శుభాకాంక్షలు

విజయ

## విజయపథంలో పయనించుచున్న కర్నూలు మిల్క్ యూనియన్

| | 2021 వరకు | 2021 నుండి 2025 | పెరుగుదల |
|---|---|---|---|
| 1. వార్షిక వ్యాపారం | 180 కోట్లు | 310 కోట్లు (2024-2025 ఆర్థిక సం॥గాను | 80% శాతము పెరుగుదల |
| 2. పాలు, పాల పదార్థములు అమ్మకము రోజునకు (సగటున) | 80 వేల లీటర్లు రోజునకు | 1,20,000 లీటర్లు (రోజుకు) | 25% పెరుగుదల |
| 3. పాల సేకరణకు రోజునకు (సగటున) | 50 వేలు | 1,30,000 లీటర్లు (రోజుకు) | 130% పెరుగుదల |
| 4. మూలధన పెట్టుబడి (యంత్రములు/బిల్డింగ్ తదితరములు ఆధునీకరణ కొరకు వెచ్చించడమైనది.) | 1.40 కోట్లు ప్రతి సంవత్సరము (సగటున) | 36 కోట్ల రూపాయలు ఆరంభం నుంచి రెండు దశాబ్దాలుగా ఎటువంటి ఆధునికీకరణకు, సామర్ధ్యంనకు మెరుగుదలకు నోచుకొని యంత్రములు, భవనములు, వాటి మరమ్మతులకు వెచ్చించబడినది. | ప్రతి సం॥ సగటున 9 కోట్లు ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకొని కార్పొరేట్ డైరీలకు ధీటుగా ఉత్పత్తుల యొక్క నాణ్యత మెరుగుపరచుకోవడం పాడయిన యంత్రముల వలన ఉత్పత్తికలుగు వ్యయాలను అరికట్టి కార్మిక భద్రత పెరుగుదల. |
| 5. పాడి రైతులకు చెల్లించిన బోనసు | 1990 నుండి 2021 వరకు ఏవిధమైన చెల్లింపులు లేవు. | 17 కోట్ల రూపాయలు (నాలుగు సంవత్సరాలు చెల్లించడమైనది) | ప్రతి సం॥ సగటున పాడిరైతులకు 4.2 కోట్లు బోనసు చెల్లింపు |
| 6. ఉద్యోగులు/కార్మికులకు బోనసు చెల్లింపులు | 1990 నుండి 2021 ఏవిధమైన చెల్లింపులు లేవు. | 3 కోట్లు 50 లక్షలు (నాలుగు సంవత్సరములు చెల్లించడమైనది) | ఉద్యోగులకు వార్షిక ఇంక్రిమెంట్ పెరుగుదల ఉద్యోగులకు సగటున 8% నుండి 10% జీతం పెరుగుదల. వారికి బోనసు సంవత్సరానికి 80 లక్షలు |
| 7. పాడి రైతులకు గేదెల కొనుగోలుకు 20% రాయితీ చెల్లించుట | అమలుపరచ లేదు | 1 కోటి 10 లక్షలు నాలుగు సంవత్సరములు చెల్లించడమైనది. | సగటున సంవత్సరానికి 30% పాల ఉత్పత్తి పెరుగుదల. |
| 8. క్షీరబంధు పథకము క్రింద మరణించిన పాడిరైతుల కుటుంబమునకు ఆసరాగా చెల్లించుట. | అమలుపరచలేదు | 15 లక్షలు చెల్లించడమైనది. | మరణించిన పాల ఉత్పత్తి దారుల గౌరవార్థం చిరు నివాళి. |

★ రాయలసీమలోని నిరుద్యోగులకు కర్నూలు మిల్క్ యూనియన్ ద్వారా ప్రతి సంవత్సరం నిరుద్యోగులకు ఉపాధి అవకాశం. దాదాపు 200 మందికి జీవనోపాధి ఏర్పాటు



శ్రీ S.V.జగన్ మోహన్ రెడ్డి గారు
చైర్మన్



కర్నూలు మిల్క్ యూనియన్ వారి ఉత్పాదన



G.ప్రదీప్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్, నంద్యాల

రుచికి నాణ్యతకు
మారుపేరు విజయ పాలు



**కర్నూలు జిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సమితి, నంద్యాల**

**నంద్యాల: 94414 84939, కర్నూలు: 94407 16055**

# పార్వతీ తనయా.. ఆది పూజ్యాయా..!

★ విఘ్నాలు తొలగించరావయ్యా.. విఘ్నరాయా
★ నేటి నుంచి వినాయ చవితి ఉత్సవాలు
★ వాడవాడలా కొలువుదీరనున్న గణపయ్యలు
★ కోలాహలంగా వినాయక మండపాలు



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్‌న్యూస్ :** పార్వతి దేవి ప్రతిమను తయారు చేసి ప్రాణం పోసిన తనయుడే విఘ్నేశ్వరుడు.. పార్వతిదేవి స్నానానికి వెళ్లే సమయంలో ఇంట్లోకి ఎవరిని అనుమతించకుండా కాపాలాకు ఆదేశించింది గణపతి. అప్పుడే వచ్చిన శివుడితో కాపలావున్న గణేషుడు అడ్డుకొని లోపలకి రాన్వీలేదు. దీంతో తన త్రిశులంతో బాలుడి తలను నరికివేస్తారు. అయితే పార్వతి దేవి కొపాన్ని శాంతించడానికి ఉత్తర దిక్కు తలపెట్టిన జీవి తలను తీసుకురామ్మని పురమాయిస్తారు పరమేశ్వరుడు. తలను తీసుకురావడానికి వెళ్లిన వారికి ఉత్తర దిక్కును పడుకొనివున్న ఏనుగు తలను తీసుకొస్తారు. శివుడు ఆ తలను పెట్టి గణనాథునికి ప్రాణం పోస్తారు. ఏ శుభకార్యాం ప్రారంభించిన ముందుగా గణపతి పూజ చేస్తారని ఆది పూజ్యుడిగా గణనాథుడు పూజలు అందుకుంటారని పార్వతిదేవిని శాంతింప చేస్తారు ముక్కోటి దేవతలు. లంభోధరుడు రూపాన్ని చూసి చంద్రుడు నవ్వతారు. దీంతో గణపతి చంద్రున్ని అందహీనుడు కావాలని శపిస్తారు. దిక్కుతొచని చంద్రుడు శివుడు చెంతకు వెళ్లి ప్రాదేయపడుతారు. తనకి జరిగిన అన్యాయానికి 15 రోజులు చంద్రుని కాంతి పెరుగుతూ.. 15 రోజుల తర్వాత తగ్గుతూ ప్రకాసిస్తావని గణపతి శాపానికి ఉపశమనం కలిగిస్తారు. అయితే వినాయక చవితి రోజు ఎవ్వరైతే చంద్రున్ని చూస్తారో ఆ ఏడాది నీలాప నిందలు మోయక తప్పదని వినాయకున్ని శాంతింప చేస్తారు. చంద్రున్ని చూసిన వారు ఆ రోజు వినాయకుడి ముందు గుంజిళ్లు తీసి నీలాప నిందలు పడకుండా చేసుకుంటారని గణపతి చరిత్రను చెప్పుకుంటాం... వినాయక చవితిని గణపతి జన్మదినంగా ఊరు వాడలు ఉత్సవాలు జరుపుకుంటారు. గణపతికి ఇష్టమైన పిండి వంటలు, ఉండ్రాలు నైవేధ్యం పెట్టి మూడు, ఐదు, తొమ్మిది, పదకొండు రోజుల పాటు విశిష్ట పూజలు, వ్రతాలు చేపడుతారు. ఇందులో భాగంగానే నేడు జరిగే వినాయక చవితి ఉత్సవాలకు పెద్ద ఎత్తున విగ్రహాలు ఆయా వినాయక మండలి ఆధ్వర్యంలో గణపతి విగ్రహాలను కొలువుదీరుస్తారు. ఎమ్మిగనూరులో ఈ ఏడాది ప్రత్యేకంగా కొండవీటి ప్రాంతంలో ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా తులసి పూసలతో 16 అడుగుల వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఇక శివ సర్కిల్, తేరు బజారు, గాంధీనగర్, ఎస్.ఎం.టీ కాలనీ 6వ లైన్, కర్నూలు బైపాస్ తదితర ప్రాంతాల్లో పెద్దపెద్ద విగ్రహాలు కొలువుదీరుస్తారు. మూడు రోజులు పూజులు అందుకున్న భక్తుల విఘ్నాలు తొలగించి తుంగభద్ర దిగువ కాలువ వరకు భారీ ఊరేగింపుగా వెళ్లి నిమ్మజనం చేపడుతారు. ఇందుకు ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి, పట్టణ సీఐ వి.శ్రీనివాసులు, రూరల్ సీఐ మధుసుధన్‌రావు, ఎస్ఐలు, అగ్నిమాపక, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ శాఖ అధికారులు తగు జాగ్రత్త పరమైన చర్యలు తీసుకున్నారు.

## అభివృద్ధికి మండల స్థాయి అధికారులు సహకరించాలి.. ఎంపీపీ

**తుగ్గలి,మేజర్ న్యూస్ :** గ్రామాల అభివృద్ధికి మండల స్థాయి అధికారులు పూర్తిగా సహకరించాలని మండల పరిషత్ అధ్యక్షులు ఆర్, రామాంజనమ్మ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మండల్ పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ రామాంజనమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధికి అందరూ సహకారము అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాష, , తాసిల్దార్ రవి, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అంకిత భావంతో పనిచేసే వారికి పదవుల్లో పెద్ద పీట

– జిల్లా పరిశీలకుడు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి
– పాల్గొన్న మంత్రులు ఫరూక్, బీసి, ఎంపి, ఎమ్మెల్యేలు



సమావేశంలో మాట్లాడుతున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



జెండాను ఆవిష్కరిస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి


**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసే వారికి గుర్తింపు ఇస్తుందని పార్టీ కోసం అంకిత భావంతో పని చేసే వారికే పార్టీ పదవుల్లో పెద్ద పీట వేస్తుందని నంద్యాల జిల్లా పరిశీలకులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. నంద్యాల జిల్లా టీడీపీ కార్యాలయంలో మంగళవారం నంద్యాల పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. జిల్లా టీడీపీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బిసి జనార్ధన్‌రెడ్డి, ఎంపి బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు కోట్ల సూర్య ప్రకాశ్‌రెడ్డి, బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, అఖిలప్రియ, గౌరు చరితా,గిత్తా జయసూర్య, మాజీ మం త్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి, ఆర్ఐసి చైర్మేన్ సుబ్బారెడ్డిలు హాజరయ్యారు. జిల్లా పార్టీ పదవుల తోపాటు అనుబంధ విభాగాల కమిటి ఎంపికలో భాగంగా నంద్యాలకు వచ్చిన త్రిసభ్య కమిటి సభ్యులైన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, గుంటూరు మేజర్ కోవెలముడి రవీంద్ర, ఆర్డీసీ కడప జోన్ చైర్మేన్ పూలనాగరాజులు హాజరయ్యారు. ముందుగా మంత్రులు ఫరూక్, జనార్ధన్‌రెడ్డిలు మాట్లాడుతూ పార్టీ పదవుల కేటాయింపుల్లో భాగంగా ఆశావాహుల జాబితా కోసం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సీనియర్ నేతల నుంచి అభిప్రాయాలను సేకరించేందుకు కమిటి సభ్యులు వ చ్చారన్నారు. పార్టీ పదవులపై ఆసక్తి ఉన్న వారు కమిటికి తమ ప్రతిపాదనలను ఉంచారన్నారు. అన్ని అంశాలను పరిగనలోకి తీసుకొని పార్టీ అధిష్టా నం నిర్ణయం తీసుకుంటుందన్నారు. సోమిరెడ్డి మాట్లాడుతూ పార్టీ పదవులపై అధిష్టానందే తుది నిర్ణయమన్నారు. పార్టీ పదవులపై ఆసక్తి ఉన్నవారి అభిప్రాయాలను కమిటి ముందు ఉంచారన్నారు. తెదేపాను గ్రామ స్థాయి నుంచి బలోపేతం చే యడమే లక్ష్యంగా పదవులకు ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. ఫిరోజ్, ఫయాజ్‌తోపాటు కార్పొరేషన్ల చైర్మేన్లు, డైరెక్టర్లు, రాష్ట్ర కార్యదర్శులు, పార్టీ ప్రతినిధులు హాజరయ్యారు. ముందుగా పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను సోమిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు.

# ఉల్లి పెట్టిస్తున్న అప్పుల "కన్నీరు"

**మనం పేకాటలో అందర్ బహర్ ఆడటం చూసుంటాం ..తగిలితేలక్కి.. లేదంటే చిప్పనే చేతికి ..అలా ఉంటుంది ఉల్లిరైతుల పరిస్థితి.. ధరలు , దిగుబడులు అందాయా.. నేనేరాజు.. నేనే మంత్రి లంటూ అయితే లక్షాధికారి.. కాదంటే అప్పుల బికారి.. ఇలా ఏటా ఉల్లిరైతు పెట్టిన పెట్టుబడులు అందక పెట్టిన పెట్టుబడులు రాక ఉలిక్కి పడుతున్నాడు.. ఉల్లి చేసిన మేలు తల్లి కూడా చెయ్యదు అంటారు.. కాని ఉల్లికి తెచ్చిన అప్పులు తీరక కన్నీరు కీడును చేస్తుంది.. పంటకు పెట్టిన పెట్టుబ డులు రావని ఎమ్మిగనూరు మండలంలోని ఓ రైతు తన పంటను గొర్రెల మేపుకు వదిలేశారు.. అంటే ఎంత దీనంగా ఉల్లి రైతులు దిగులు చెందుతున్నారో..**

★చేతికొచ్చిన పంట గొర్రెల పాలు
★రూ.లక్షల్లో అప్పులు .. కష్టానికి లేని ఫలితం
★కర్నూలు మార్కెట్ కొనేదిక్కులేదు
★20 వేల బస్తాలు చేరుకుంటే.. 8 వేల బస్తాల విక్రయాలు..!!
★దళారుల చేతిలో రైతులు దగా
★అరకొర పంట .. పొలాల్లోనే కాటాలు
★మిగులు పంట వర్షార్పణం

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఖరీఫ్ సీజన్‌లో తొలిపంటగా చేతికొచ్చిన ఉల్లి అన్నదాతను నిండా ముంచేసింది.. దిగుబడులు రాక పోవడం .. వర్షాలకు చేతికొచ్చిన పంట కుల్లిపోవడం.. మరో పక్క ధరలు కుదించుకుపోవడంతో పెట్టుబడులు అక్షల్లో మునిగిపొయ్యారు.. కూలీలకు కూడా వచ్చిన సొమ్ములు చాలవని పంటను గొర్రెలపాలు చేసుకుంటున్నారు.. కళ్లలో నీరు తెపిపచే ఉల్లి అప్పుల కన్నీరు మాత్రం మిల్చింది..ఎకరానికి రూ. 70 వేల రూపాయులు పెట్టుబడులు పెడితే 70 బస్తాల ఉల్లి పంట పండింది.. అంటే వెయ్యిరూపాయలు పెట్టుబడి అయితే ధరలు వెక్కిర్చిడంతో క్వింటాలు ధర 500 అమ్ముకుంటే అదే ఎక్కవ అంటున్నారు దళారులు, వ్యాపారులు దీంలో ఎకరానికి పెట్టుబడులు అందకపోగా మరో 35 వేల రూపాయలు అప్పుగా మిగులుతుంది. సోమవారం కర్నూలు మార్కెట్‌కు ఉల్లి 20 వేల బస్తాలకు పైగా చేరుకుంటకొనే వ్యాపారులు లేక కేవలం 8 వేల సంచులు వరకు అమ్ముడు అయినట్టు అక్కడి అధికారుల లెక్క.. మిగులు 12వేల బస్తాల ఉల్లి రైతులు తమ పంటను ఎవరు కొంటారా అని ఎదురు చూడటం తప్ప ఇంకో మార్గం కనిపించడంలేదు.. మార్కెట్‌కు తరలించకుండా ఉన్నదగ్గరే దళారులతో అమ్మకాలు చేపడుతున్న రైతుల కనీసం రవాణా ఖర్చులు బస్తాకు రెండు వందల వరకు మిగులుతుం దని ఇక సరుకునకు ఎంత ధరలను అందిస్తే అంతకు అమ్ముకుని అప్పులను మూటగట్టుకుంటున్నాం అని రోదిస్తున్నారు. ఇక పోతే ఇటీవల కురిసిన వానలకు ఉల్లి పంట దెబ్బతిని ఒక్క రూపాయి కూడా చేతికి అందకుండా పండిన పంటను రోడ్డున పాడేసిన రైతులు లేకపోలేదు.. ఆరుకాలం కష్టం చేసి,లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టినా ఉల్లిరైతుకు తీరని అప్పులతో కన్నీరు మాత్రమే మిగిలిందని ఆందోళ న చెందున్నారు. ప్రభుత్వం పంటల భీమాతోనైనా ఆదుకుంటే బాగుంటుందని తక్షన సహాయం కోసం ఎదురుచూస్తున్నారు.



ఉల్లి పంటను మేస్తున్న గొర్రెల మంద



రైతులు వదిలేసి ఉల్లి ఏరుకుంటున్న జనాలు

**ఆత్మహత్యనే శరణ్యం .. రైతు భాషా రాళ్లదొడ్డి ఎమ్మిగనూరు మండలం :** తనకు రెండు ఎకరాల పొలంలో ఉల్లిపంట వేయ్యడం జరిగింది ఎకరానికి దాదాపు లక్ష ఇరవై వేల రూపాయలు ఎకరానికి పెట్టుబడులు పెట్టాను.. కాని పంట దిగుబడులు లేక పోవడమే కాక ధరలుకూడా లేక తీవ్ర నష్టాలు వచ్చాయి కనీసం 30 వేల రూపాయలు కూడా ఎకరానికి రావడంలేదు. దీంతో పంటను గొర్రెల మేపుకు వదిలేశా. ప్రభుత్వం ఆదుకోవలన్న ద్యాస కూడా లేదని వాపోయ్యారు భాషా




రాళ్లదొడ్డి రైతు భాషా



చంద్రయ్య రైతు వర్కూరు

**ఉన్నచోటే అమ్ముకుంటే రవాణాఖర్చులు మిగులుతాయి.రైతు చంద్రయ్య వర్కూరు. కోడుమూరు మండలం :** తాడేపల్లిగూడెంకు అయినా.. సమీపంలో కర్నూలు మార్కెట్‌కు తరలిద్దాం అనుకున్నా ధరలు చూసి ఆందోళన చెందక తప్పడంలేదు. కనీసం రవాణా ఖర్చులు బస్తాకు 100 రూపాయలనుండి 150 రూపాయల వరకు అయినా మిగులు అవుతాయని ఆశతో ఇక్కడికి వచ్చిన వ్యాపారులతో బేరాలు చేసుకుని పంటను విక్రయించుకుంటున్నాం అంటున్నారు చంద్రయ్య.. కానీ పాలకులు బీమాలో ఆదుకుంటే బాగుంటుందన్నారు.

# పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం...అనుమతులు త్వరగా ఇవ్వాలి


పారిశ్రామికవేత్తల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్‌లో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై యువ పారిశ్రామికవేత్తలకు, పారిశ్రామికవేత్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు చేయూతను ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం యువ పారిశ్రామికవేత్తలకు అండగా ఉంటుందన్నారు. పరిశ్రమల స్థాపనకు అవసరమయ్యే పెట్టుబడి సాయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి కూడా సులభతరంగా పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎక్కువ శాతం హార్టికల్చర్, పసుపు, సుగంధ ద్రవ్యాలు, పూలు, పండ్ల మొక్కల పెంపకం ఎక్కువ శాతం చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో సుమారు 33శాతం అటవీ ప్రాంతం ఉండగా 1/3 వంతు సాగుభూమి ఉండగా అందులో ఎక్కువ శాతం వరి, జొన్న తదితర పంటలను సాగు జరుగుతుందని చెప్పారు. పశు సంపదతో పాటు జిల్లాలోని బనగానపల్లె, డోన్ ప్రాంతాల్లో 90శాతం సున్నపురాయి పరిశ్రమలతో పాటు 10శాతం ఇనుప ఖనిజం లవణాలు ఉండడం వల్ల మైనింగ్ కార్యకలాపాలు నిర్వహణకు పెద్ద ఎత్తున అవకాశాలు ఉంటాయన్నారు. సదరు సంస్థల ఏర్పాటుకు బ్యాంకర్స్ వైపు నుంచి కూడా పూర్తి సహకారం అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం మహబూబ్‌బాషా, డిప్యూటీ చీఫ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, కార్మిక శాఖ సహాయక కమిషనర్ బషీరున్నిసాబేగం, కాలుష్య నియంత్రణ సంస్థ ఈఈ కిషోర్‌రెడ్డి, పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత పై మంత్రి బీసీతో కలెక్టర్ సమీక్ష


ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డితో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**నం ద్యాల ఆర్‌అండ్‌బి అతి థి గృహంలో రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టు బడులు, మౌళిక సదు పాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిని జిల్లా కలెక్టర్ రాజకుమారి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై సమీక్షించారు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయానికి అవసరమైన మేరకు యూరియాను రైతులకు అందుబాటులో ఉంచాలని, రైతులకు యూరియా సమస్య తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా రైతులకు సరిపడా యూరియా అందజేయాలని రైతులు తమ పంటకు సరిపడ యూరియా మాత్రమే తీసుకోవాలని యూరియా కొరత ఏర్పడుతుందనే ఆందోళనతో అధిక మోతాదులో యూరియా కొనుగోలు చేయవద్దని సూచించారు. ప్రభుత్వం ఏ సీజన్‌కు సంబంధించి ఆ సీజన్‌లో రైతలుకు సరిపడ యూరియా అందజేయడం జరుగుతుందని తెలిపారు. యూరియా కొనుగోలు విషయంలో బ్లాక్ మార్కెట్‌కు ఆస్కారం లేకుండా తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్‌కు సూచించారు.


## మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం..

**– మట్టి వినాయకులను మఠం పీఠాధిపతి పంపిణీ**


మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న మఠం పీఠాధిపతి

**మంత్రాలయం, మేజర్‌న్యూస్ :** బంకమట్టితో తయారు చేసిన వినాయకుని పూజించి పర్యావరణాన్ని కాపాడుదామని శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు పిలుపునిచ్చారు. మంగళవారం శ్రీ మఠం పీఠాధిపతి భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ, పర్యావరణ అనుకూలంగా బంకమట్టితో తయారు చేసిన విగ్రహాలను పూజించడం మన సంస్కృతి అన్నారు. వినాయకుని పూజించడం యొక్క ప్రాముఖ్యతను, సాంస్కృతి గురించి వివరించారు. ఈ కార్యక్రమాన్ని రాఘవేంద్ర గౌడ్ అతని బృందం నిర్వహించారు.

## నానో యూరియాతో అధిక దిగుబడులు




**కర్నూలు జడ్‌పి, మేజర్‌న్యూస్ :** నానో యూరియాతో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని కర్నూలు మండల వ్యవసాయాధికారి రూఫస్ రోనాల్డ్ తెలిపారు. మంగళవారం మండల ంలోని ఎదురూరు, జి సింగవరం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులకు సాగు, సస్యరక్షణ చర్యలపై రైతులకు వివరించారు. సాంప్రదాయ యూరియాలో పంటలు కేవలం 30నుండి 40శాతం నత్రజని మాత్రమే వినియోగిస్తాయని మిగతా వృధా అవుతుందన్నారు. నానో యూరియాతో 80శాతం కంటే ఎక్కువ సమర్థత చూపుతుందని తెలిపారు. అరలీటరు నానో యూరియా 45కిలోల యూరియాతో సమానమన్నారు. రసాయన మందులు తగ్గించి పర్యావరణానికి మేలు చేసినవారవుతామన్నారు. కార్యక్రమంలో జిల్లా రీసోర్స్ వ్యవసాయాధికారి సునీత, ఏఈఓ మువీన్, విఏఏ సుధీర్, రైతులు తదితరులున్నారు.

## హోంగార్డు కుటుంబానికి రూ.38 లక్షల ప్రమాద భీమా చెక్కు అందజేసిన ఎస్పీ


భీమా చెక్కును హోంగార్డు కుటుంబ సభ్యులకు అందజేస్తున్న ఎస్పీ

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డ యూనిట్‌లో హోంగార్డుగా పని చేస్తున్న ఎస్ మాలిక్ భాషా కుటుంబానికి రూ. 38 లక్షల ప్రమాద బీమా చెక్కును జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మంగళవారం అందజేశారు. ఆళ్ళగడ్డ యూనిట్‌లో హోంగార్డుగా పని చేస్తున్న ఎస్ మాలిక్ భాషా హెచ్‌జీ 208 విధులు ముగించుకొని వెళ్తున్న క్రమంలో ఆళ్ళగడ్డ నుంచి దొర్నిపాడు మధ్యలో యాక్సిడెంట్‌కు గురై 16-5-2025న మృతి చెందడం జరిగింది. హోంగార్డుకు డ్రైవింగ్ లైసెన్స్ ఉండటంతో హోంగార్డు కుటుంబానికి పోలీస్ సాలరీ ప్యాకేజీ కింద యాక్సిస్ బ్యాంక్ రూ.30 లక్షలు ప్రమాద బీమా కల్పించడంతో పాటు, హోంగార్డు కూతురు మైనర్ కావడంతో రూ.8 లక్షలు అధనంగా బీమా సౌకర్యం కల్పించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. యాక్సిడెంట్‌కు గురైన హోంగార్డు కుటుంబం భార్య హుసేన్‌బీ, పిల్లలకు రూ.38 లక్షల మొత్తంను చెక్కు రూపంలో జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు కమాండెంట్ ఎం మహేష్‌కుమార్,హోంగార్డు డీఎస్పీ ప్రసాద్, యాక్సిస్ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో వినాయక చవితి సంబరాలు



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** పార్వతీ పరమేశ్వరుల కుమారుడైన వినాయకుడి పుట్టినరోజును భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారని స్కూల్ ఏజిఎం అన్వర్ బాష తెలిపారు. వినయక చవితిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక మాధవినగర్‌లోని నారాయణ పాఠశాలలో ప్రిన్సిపల్ మహమ్మద్ అల్తాఫ్ అధ్యక్షతన వినాయకునికి ఘనంగా పూజలు నిర్వహించారు. వేడుకలకు స్కూల్ ఏజిఎం ముఖ్యఅతిథిగా హాజరై వినాయక చవితి పండుగ విశిష్టతను వివరించారు. గణేశుడు జ్ఞానానికి, విజయానికి అధిపతిగా విద్యార్థులు భావిస్తారని అందుకే పండుగ శ్రేయస్సు, సంపద కోసం జరుపుకుంటారన్నారు. ప్రతి ఇంటికి వినాయకుడి విగ్రహాన్ని తీసుకువచ్చి పసుపు, కుంకుమ, అక్షితలు, పండ్లు ఉండ్రాళ్లు వంటి పూజా సామాగ్రిని సమర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, రాధ పాల్గొన్నారు.

## ఘనంగా మదర్ థెరిస్సా జయంతి వేడుకలు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** మదర్ థెరిస్సా జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కోడుమూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనంతరత్నం మాదిగ, ఐఎన్‌టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎం ఖాద్రి, మైనార్టీ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్‌లు సంకల్ బాగ్ వద్దనున్న మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మదర్ థెరిస్సా అనారోగ్యంతో బాధపడే పేదలు, అనాధలకు సేవ చేసిందన్నారు. తన జీవితాన్ని సేవకే అంకితం చేసి ప్రపంచ వ్యాప్తంగా అనేక సేవ కేంద్రాలు స్థాపించారన్నారు. నోబెల్ శాంతి బహుమతి, భారతరత్నతో పాటు ప్రపంచవ్యాప్తంగా గౌరవాలు, బహుమతులు అందుకున్న ఘనత మదర్ థెరిస్సాది అని కొనియాడారు.

## ఎంబిబిఎస్ అడ్మిషన్లు ప్రారంభం


అడ్మిషన్లు స్వీకరరిస్తున్న ప్రిన్సిపల్ డా. చిట్టి నరసమ్మ

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** కర్నూలు వైద్య కళాశాల నందు 2025-26కు సంబంధించి ఎంబిబిఎస్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. చిట్టి నరసమ్మ ఓ ప్రకటనలో తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు స్టేట్ కోటా కింద ఎంబిబిఎస్ అడ్మిషన్లు ప్రారంభించామన్నారు. మంగళవారం మొదటిరోజున 68మంది విద్యార్థులు వైద్య కళాశాలలో అడ్మిషన్లు తీసుకున్నారని ఈ నెల 29వ తేదీ వరకు ఫస్ట్ ఫేస్ అడ్మిషన్లకు అవకాశం ఉందని తెలిపారు.

## శాశ్వత లోక్ అదాలత్‌లో కేసులు సత్వరమే పరిష్కారం

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రజా వినియోగ సేవలకు సంబంధించి ఏవైనా కేసులు ఉంటే శాశ్వత లోక్ అదాలత్‌ను సంప్రదించి ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా సత్వరమే పరిష్కరించుకోవాలని శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు ఎం వెంకట హరినాథ్, సభ్యులు శివశంకర్ రెడ్డి, డి రాజుబాబులు అన్నారు. కర్నూలుకు చెందిన టి మహబూబ్ బాషా, బి రమాలింగప్ప, జిఎన్ మూర్తి, బిసి కాసీం సాహెబ్(వాదులు)నగరంలో పుల్లారెడ్డి కాలేజీ నుండి శ్రీ చైతన్య జూ. కాలేజీ వరకు వీధిదీపాలు లేనందున ప్రజలు నడవడానికి ఇబ్బంది పడుతుండడంతో ఈ సమస్యపై కాలనీవాసులతో కలిసి పిటిషన్లను దాఖలు చేశారు. ఈ విషయంలో వారు శాశ్వత లోక్ అదాలత్‌ను ఆశ్రయించగా అదాలత్ వారు ప్రతివాదులకు నోటీసులు ఇచ్చి ఇరుపార్టీలకు ఆమోధయోగ్యమైన పరిష్కారాన్ని సూచించినట్లు తెలిపారు. ఇరు వర్గాల మధ్య రాజీ ప్రకారం వీధిదీపాలను ఏర్పాటు చేశారని తెలిపారు.

## పర్యావరణాన్ని కాపాడుదాం.. మట్టి గణపతిని పూజిద్దాం



మట్టి వినాయకుల పంపిణీ దృశ్యం

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** పర్యావరణాన్ని కాపాడుదామని, మట్టి గణపతిని పూజిద్దామని ఆర్యవైశ్యులు అన్నారు. మంగళవారం పటణంలోని పొట్టి శ్రీరాములు సెంటంలో వాసవీ కాంప్లెక్స్ నందు మట్టితో చేసిన వినాయక విగ్రహాలను ఆర్యవైశ్యులు, టీడీపీ నాయకులు పాల్గొని పంపిణీ చేశారు. వినాయక చవితి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, అందులో భాగంగానే ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో 500 మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. వినాయక విగ్రహాలను ప్రతిష్టించుకొని ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని, పర్యావరణ పరిరక్షణకై మట్టి విగ్రహాలను వాడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు వాసవీ క్లబ్ ప్రసిడెంట్ సంజీవరాయ ప్రసాద్, నంద్యాల నందనం క్లబ్ ప్రసిడెంట్ నాగేంద్ర, పలుసా రాము, పి నాగరాజు, పి. రవి, టి. గోపాలకృష్ణ, టి. మురళీకృష్ణ, లాలం జనార్ధన్,లాలం మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ శ్రీశైలం నియోజకర్గం సమన్వయకర్త అన్నారపు శేషిరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు అబ్దుల్ కలాం, పట్టణ అధ్యక్షులు మోమిన్ రసూల్, క్లస్టర్ ఇన్‌చార్జి ఖలీలుల్లాఖాన్, మండ్ల శంకర్‌రెడ్డి, రఘుస్వామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



- కర్నూలు జిల్లా తెదేపా పార్లమెంటరీ సమావేశంలో అభిప్రాయాలను సేకరించిన త్రిసభ్య కమిటి
- మెజారిటీ నేతలు తిక్కారెడ్డి పేరు ప్రతిపాదించినట్లు సమాచారం

# తిక్కారెడ్డి వైపు మొగ్గు ?

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :**
తెదేపా కర్నూలు జిల్లా అధ్యక్షుడిగా మరోమారు తిక్కారెడ్డికే అవకాశం దక్కవచ్చని విశ్వసనీయంగా తెలుస్తోంది. మంగళవారం కర్నూలు నగరంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాలులో కర్నూలు తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ స్థాయి విస్తృత కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి తెదేపా అధిష్టానం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటి సభ్యులు మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ఎంపి పార్థసారధి, ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబులు హాజరయ్యారు. సమావేశానికి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి అధ్యక్షత వహించారు. మంత్రి టి.జి.భరత్, పొలిట్ బ్యూరో సభ్యులు కెఇ కృష్ణమూర్తి, ఎంపి బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యేలు గౌరు చరిత, కెఇ శ్యాంబాబు, బొగ్గుల దస్తగిరి, ఎమ్మెల్సీ బిటి నాయుడు, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ మంత్రి కెఇ ప్రభాకర్, మాజీ ఎంపి డాక్టర్ సంజీవ్‌కుమార్ తదితరులు హాజరయ్యారు. అంతర్గత ఎన్నికల్లో భాగంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతోపాటు జిల్లా కమిటి, తెదేపాకు చెందిన వివిధ విభాగాలకు కార్యవర్గ ఎంపికలో భాగంగా పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ఎంపిలు, మాజీ ఎమ్మెల్యేలు తదితరుల నుండి త్రిసభ్య కమిటి సభ్యులు అభిప్రాయ సేకరణ చేశారు. ఈ సందర్భంగా మూడు పేర్లు ప్రతిపాదనలోకి వచ్చినట్లు తెలిసింది. ఇందులో మెజారిటీ సభ్యులు తిక్కారెడ్డి వైపు మొగ్గు చూపించినట్లు తెలుస్తోంది. సభ్యుల అభిప్రాయాలను అధిష్టానం దృష్టికి తీసుకెళతామని, తుది నిర్ణయం అధిష్టానం తీసుకుంటుందని ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి చెప్పారు. పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేసిన వారందరికీ సమున్నతమైన స్థానం దక్కుతుందని ఈ సందర్భంగా పలువురు నేతలు చెప్పారు. దాదాపు 2వేల మందికి పదవులు దక్కబోతున్నాయని వారు పేర్కొన్నారు. ఎవరూ అసంతృప్తికి లోను కావలసిన అవసరం లేదని, ఇంకా నామినేటెడ్ పదవులు కూడా దక్కుతాయని వారు చెప్పారు. తిక్కారెడ్డి మాట్లాడుతూ తనకు, మీనాక్షినాయుడుకు అన్యాయం జరిగిందని, అయితే పదవులు కావాలంటే ఓపికతో ఉండడం అవసరమని అన్నట్లు తెలుస్తోంది.

## మలేరియా నిర్మూలనకు చర్యలు



**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** మలేరియా నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర్‌రావు అన్నారు. మంగళవారం కోవెలకుంట్లలోని పాండురంగ స్వామి గుడి దగ్గర కోనేరులో జంజుసియా చేపలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని, దోమల నివారణకు ఎవరికి వారు చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఇళ్ళల్లో తొట్లు, డ్రమ్ములలో నీటిని ఎక్కువ కాలం నిల్వ ఉంచకుండా చూసుకోవాలని, దీని వల్ల దోమలు వ్యాప్తి చెంది వ్యాధులు సోకే ప్రమాదం ఉందని అన్నారు. ఆయా గ్రామాలలో హెల్త్ వర్కర్లు పర్యటించి మురుగు నీరు నిల్వ ఉన్న చోట దోమలు వ్యాప్తి చెందకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ విశ్వనాథ్, సూపర్ వైజర్ ముని స్వామి, ఏఎన్ఎం సుజాత, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం.... .పర్యావరణాన్ని కాపాడుదాం...

**ఏకలవ్య సేవా సమితి**



మట్టి విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేస్తున్న ఏకలవ్య సేవా సమితి సభ్యులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** పర్యావరణాన్ని కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరం బాద్యతగా ఉండాలని, అందులో భాగంగానే వినాయకచవితి పండుగను పురస్కరించుకొని ప్రతి ఒక్కరం మట్టి గణపతిని పూజించి, పర్యావరణానిన మనవంతు కాపాడుకుందామని ఏకలవ్య సేవా సమితి సభ్యులు పేర్కొన్నారు. వినాయకచవితి పండుగను పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని స్థానిక ఏకలవ్య విగ్రహం వద్ద ఏకలవ్య సేవా సమితి ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ సి.ఎల్లప్ప(ఎంఎస్,జిఎస్), ఆయన సతీమణి ఏకలవ్య సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు సిహెచ్.మనోరమ, సమితి సభ్యులు శేఖర్, శేషాద్రి, మహేంద్ర, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అభిరుచి మధుకు శుభాకాంక్షలు తెలిపిన డోన్ బీజేపి నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్‌:** నంద్యాల జిల్లా బీజేపి పార్టీ అధ్యక్షులు అభిరుచి మధు పుట్టినరోజును పురస్కరించుకొని మంగళవారం నంద్యాల జిల్లా కేంద్రంలోని బీజేపి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన వేడుకల్లో డోన్ బీజేపి నాయకులు పాల్గొని జిల్లా అధ్యక్షులు అభిరుచి మధుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డోన్ బీజేపి నాయకులు విశ్వకర్మ ఇంప్లిమెంట్ మెంబర్ ఆర్మీరామయ్య, ఎన్‌టి, డిఎన్‌టి కన్వీనర్ అరబోలు నాగ రాజు, నంద్యాల జిల్లా ఐటి సెల్ కన్వీనర్ అరబోలు వీరేష్, యువ నాయకుడు రాజపుత్ కమలేష్, ఎస్సి మోర్చా రమేష్, కెసి. మద్దిలేటి, దామోదర్‌నాయుడు, లక్ష్మీనారాయణ, ఉమ్మాజి, రామ చంద్రనాయుడు, బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




అభిరుచి మధుకి శుభాకాంక్షలు తెలుపుతున్న డోన్ బీజేపి నాయకులు

## చిన్నారి మృతికి ఆర్‌డిఓ సందీప్‌కుమార్ నివాళులు

**అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేసిన డిపిఓ జి.భాస్కర్**



వెల్దుర్తి ఆసుపత్రిలో చిన్నారుల ఆరోగ్య రికార్డును పరిశీలిస్తున్న డిఎంహెచ్‌ఓ శాంతికళ

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** డెంగ్యూ జ్వరంలో మృతి చెందిన చిన్నారి మోక్షిత(7) మృతికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ఆర్‌డిఓ సందీప్‌కుమార్ నివాళులర్పించారు. పట్టణంలోని 6వ వార్డులో నివాసం ఉంటున్న సిపిఐ మండల కార్యదర్శి టి.కృష్ణ, సునీత దంపతుల కుమార్తె ఏడేళ్ళ వయస్సు గల మోక్షిత డెంగ్యూ జ్వరానికి గురై కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. గత వారం జ్వరానికి గురైన చిన్నారి తల్లిదండ్రులు ముందుగా వెల్దుర్తి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువచ్చి వైద్య చేయించారు. డెంగ్యూ లక్షణాలు ఉండటంతో మోక్షితను మెరుగైన వైద్యం కోసం ఈనెల 22వ తేది కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స కొలుకోలేకపోయింది. చిన్నారి మోక్షిత శారద కాన్వెంట్‌లో 2వ తరగతి చదువుతుంది. ఒకగానొక్క కుమార్తె డెంగ్యూతో మృతి చెందడంతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. కాలనీలో విషాదం నెలకొంది. స్థానిక వైద్యాధికారులు, సిబ్బంది, పంచాయితీ అధికారులు మృతురాలి ఇంటి పరిసరాల్లో పారిశుద్య పనులు, రసాయనాల పిచికారి చేపట్టారు.

**చిన్నారి మృతికి నివాళులు అర్పించిన ప్రముఖులు, అధికారులు :–** చిన్నారి మోక్షిత డెంగ్యూతో మృతి చెందిన సమాచారం తెలుసుకున్న పత్తికొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ, వైకాపా మండల కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి, జడ్పిటిసి దాదిపోగు సుంకన్నలు చిన్నారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వీరితో పాటు వైకాపా నాయకులు బింగిదొడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, నాయకంటి రాజు తదితరులు ఉన్నారు.

చిన్నారి మృతి విషయం తెలుసుకున్న కర్నూలు ఆర్‌డిఓ సందీప్‌కుమార్, డిపిఓ జి.భాస్కర్, డిఎంహెచ్‌ఓ శాంతికళ, డిఎంఓ నూకరాజు, డిఎల్‌పిఓ లక్ష్మి, తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ, ఎంపిడిఓ సుహాసినమ్మ, మృతదేహానికి నివాళులు అర్పించి, మృతికి గల కారణాలపై ఆరా తీశారు. నివాళులు అర్పించిన వారిలో డిప్యూటి ఎంపిడిఓ రవికిశోర్, ఆర్‌ఎస్‌ఐ మంజుల, సెక్రటరీ లక్ష్మినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం సంతోషంగా ఉంది

**– టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌ఎండీ ఫిరోజ్**




**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పర్వదినం సందర్భంగా మట్టి వినాయకులను ప్రజలకు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌ఎండీ ఫిరోజ్ అన్నారు. మంగళవారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితి సందర్భంగా స్థానిక సూరజ్ గ్రాండ్ హోటల్ సమీపంలో స్మార్ట్ సిటీ ఆధ్వర్యంలో కిచెక్ గార్డెన్ హోటల్ నిర్వాహకులు గంగిశెట్టి దీపక్‌కుమార్ సహకారంతో మట్టి వినాయక విగ్రహాలను టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌ఎండీ ఫిరోజ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ ప్రజలందరికి చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ చవితి పండుగను సంతోషంగా జరుపుకోవాలని, ప్రతి కుటుంబానికి వినాయకుడి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. కుల, మతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ సభ్యులు షాహీన్, బంటి, కౌన్సిలర్లు కండే శ్యాంసుందర్‌లాల్, నాగార్జున, మాజీ కౌన్సిలర్లు కొండారెడ్డి, కృపాకర్, టీడీపీ పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్, కామిని మల్లికార్జున, జోసఫ్, గాలి చంద్రశేఖర్, ఇసుక చాంద్, గుల్లి, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు




ఎరువుల దుకాణాన్ని పరిశీలిస్తున్న అధికారులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** రైతులకు విక్రయించే ఎరువులు, యూరియా అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని తహీసీల్దార్ రమాదేవి, మహానంది ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం గాజులపల్లె గ్రామంలోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి నాగేశ్వరరెడ్డితో కలిసి వారు పరిశీలనలు చేశారు. గఫారియా, దీప్తి ఎరువుల దుకాణాలను వారు పరిశీలించి పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం దుకాణాదారులకు సూచనలు, సలహాలు చేశారు. ఎరువులను అధిక ధరలకు విక్రయించరాదని, స్టాక్ నిల్వలను బోర్డు ద్వారా రైతులకు సూచించాలని వారు తెలిపారు. నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వోలు జేజీ బాబు, వెంకటలక్ష్మమ్మలు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో నూతనంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

**– స్పెషల్ డిప్యూటీ కలెక్టర్**

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం నియోజకవర్గంలో 1200 మంది ఓటర్లు కంటే ఎక్కువ ఉన్నందున అలాంటి పోలింగ్ కేంద్రాల్లో విభజించడం జరిగిందని నియోజకవర్గ ఎన్నికల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ తెలిపారు. నూతనంగా 32 పోలింగ్ కేంద్రాల బూతులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మంత్రాలయం తహశీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి అభిప్రాయాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి, రజినీకాంత్ రెడ్డి, వేణుగోపాల్, ప్రియదర్శిని, గురు రాజరావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ తహశీల్దార్

# జనంతో కిటకిటలాడిన మార్కెట్లు

**– ట్రాఫిక్ అంతరాయంతో తీవ్రంగా ఇబ్బందులు పడ్డ వాహనదారులు**





**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మంగళవారం నగరంలోని అనేక మార్కెట్‌లలో కొనుగోలుదారులతో మార్కెట్లు కిటకిటలాడాయి. ముఖ్యంగా నగరంలోని సి క్యాంపు సెంటర్ రోడ్డు మీదనే వ్యాపారాలు కొనసాగించడంతో దాదాపు 3గంటల పాటు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పట్టణంలోని సి క్యాంపు, మద్దూర్ నగర్, పెద్ద మార్కెట్, పూలబజార్, కింగ్ మార్కెట్, వెంకట రమణ కాలనీ మార్కెట్ ఇలా అన్ని చోట్ల జనంతో కిక్కిరిసిపోయాయి. నేడు ఉదయం వినాయక చవితి పండుగ ప్రారంభం కావడంతో వినాయకునికి నైవేద్యానికి అవసరమైన, అలంకారాలకు అవసరమైన పూజా సామాగ్రి కొనడానికి జనం భారీగా మార్కెట్‌లకు తరలిరావడం జరిగింది. దీంతో ఒక్కసారిగా మార్కెట్లన్నీ రద్దీగా మారాయి. పూజకు అవసరమయ్యే పండ్లు, పూలు, ఎలక్కాయలు, అరిటాకులు, అరటిపండ్లు, చెరుకు గడలు, గడ్డి, వినాయకుని మట్టి విగ్రహాలు, తమలపాకులు వంటి వాటికి మార్కెట్‌లో వ్యాపారస్తులు ధరలు అమాంతంగా పెంచేశారు. అధిక ధరలు అయినప్పటికీ తాము వస్తువులు కొనక తప్పడం లేదని వినియోగదారులు వాపోయారు. పండుగను ఆసరాగా చేసుకుని వ్యాపారస్తులు అమాంతంగా అధిక ధరలు ప్రజలపై మోపి అధిక భారం వేయడాన్ని ప్రభుత్వ అధికారులు నివారించాలని ప్రజలు కోరుతున్నారు. 8రోజుల పాటు మార్కెట్‌లో అనేక వస్తువుల కొనుగోలుకు తాము రాక తప్పదని అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ధరలు నియంత్రించకపోతే ప్రజలు తీవ్రంగా నష్టపోతారని దీనిని కట్టడి చేయాలని ట్రాఫిక్ అంతరాయం లేకుండా వ్యాపారాలు కొనసాగేలా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.





గణేష్ విగ్రహాన్ని తీసుకెళ్తున్న భక్తుడు



మార్కెట్‌లో అమ్మకానికి ఉంచిన గణనాథులు



ట్రాఫిక్ అంతరాయం

## జీవితంలో మరిచిపోలేని పుట్టినరోజు

**– రంగుల ప్రపంచానికి పరిచయం చేసిన తల్లిదండ్రులకు పాదాభివందనం**
**– రైతు కుటుంబంలో జన్మించి..**
**.జిల్లా స్థాయి నేతగా మేలు మరువలేను**
**– సేవతో అందరి హృదయాల్లో నిలుస్తా**
**–బీజేపీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు**
**– నంద్యాలలో ఘనంగా అభిరుచి మధు పుట్టిన రోజు వేడుకలు**



అభిమానుల సమక్షంలో భారీ కేక్ కట్ చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** జీవితంలో మరిచిపోలేని పుట్టినరోజని నంద్యాల బీజేపీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు అన్నారు. రంగుల ప్రపంచాన్ని పరిచయం చేసిన తల్లిదండ్రులకు పాదాభివందనమన్నారు. రైతు కుటుంబంలో జన్మించిన తనని జిల్లా స్థాయి నేతల చేసిన మేలు ఎప్పటికి మరవలేనన్నారు. ప్రజలకు సేవ చేస్తూ అందరి హృదయాల్లో నిలిచిపోతానన్నారు. నంద్యాలలో మంగళవారం అభిరుచి మధు పుట్టిన రోజు వేడుకలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజు జరుపుకొనే మధురానుభూతి పొందాలంటే అదృష్టం చేసుకోవాల్సిందేనన్నారు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించి, గ్రామీణ ప్రాంతానికే పరిమితం కాకుండా చిన్న తనంలోనే ప్రజలు పడుతున్న కష్టాలు దగ్గరుండి చూసి చలించిపోయానన్నారు. దేశానికి, పుట్టిన గడ్డకు, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు మంచి పేరు తీసుకొని రావాలనే లక్ష్యంగా పని చేస్తూ వచ్చానన్నారు. చిన్నతనంలోనే కుటుంబ ఆర్థిక పరిస్థితులు కళ్ళ ముందు కదలాడుతున్న సమయంలో పది మందికి సేవ చేస్తే ఎప్పటికీ మరిచిపోలేరన్న విషయాన్ని స్నేహితుల వద్ద తెలుసుకున్నానన్నారు. చిన్నతనం నుంచే గ్రామంలోని పెద్దలు, చుట్టు పక్కలగ్రామాల్లో మేధావులతో పరిచయాలు పెట్టుకొని జీవితంలో అనుకున్నది సాధించడానికి ఒకొక్క మెట్టు ఎక్కుతూ పునాదులు బలంగా నిర్మించుకున్నానన్నారు. మొదట్లో తెలుగుదేశం పార్టీలో చేరి సీఎం చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యుల్లో ఒకరుగా పేరు తెచ్చుకున్నానన్నారు. రాజకీయాలలో అనూహ్య పరిమాణాలతో బీజేపీలో చిన్న కార్యకర్తగా చేరడం, బీజేపీలో చురుకుగా పాల్గొంటూ అధిష్టానం అప్పగించిన కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళడంతో అధిష్టానం పెద్దల దృష్టిలో పడటంతో తక్కువ సమయంలోనే నంద్యాల జిల్లా అధ్యక్షుడిగా సేవలు అందించే అవకాశం కల్పించారన్నారు. అలాగే బీజేపీ రాష్ట్ర అద్యక్షురాలు పురంధేశ్వరిని, నూతన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌లను నంద్యాలకు తీసుకొని వచ్చి బీజేపీ కార్యకర్తల్లో జోష్ పెంచానన్నారు. అభిమానులు, కార్యకర్తలు, మీడియా మిత్రుల సమక్షంలో 150 కేజీల కేక్ కటింగ్ చేశారు. ఉమ్మడి జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో అభిమానులు, స్నేహితులు, సన్నిహితులు భారీ సంఖ్యలో పూలమాలలు, బోకే, జ్ఞాపికలు, శాలువాలు కప్పి అభినందించారు.

## కొట్టాలచెరువులో న్యూ మాడ్యుల్ లీగల్ సర్వీసెస్ క్యాంప్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కొట్టాలచెరువు గ్రామంలో సల్సా పథకాలపై నూ మాడ్యుల్ లీగల్ సర్వీసెస్ క్యాంపున నిర్వహించినట్లు జడ్జి లీలా వెంకటశేషాద్రి తెలిపారు. మంగళవారం రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి, కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కొట్టాలచెరువు గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ గిరిజన రక్షణ, అమలు పథకం 2015 సంవాద్ అట్టడుగు వర్గాలకు బలనహీన వర్గాలకు చెందిన సంచార తెగలకు న్యాయం చేయడాన్ని బలోపేతం చేసేందుకు న్యాయసేవాధికార సంస్థ పనిచేస్తుందని అన్నారు. పిల్లలతో స్నేహ పూర్వకంగా మెలుగుతూ బాల్యవివాహాలను నిర్మూలించడం, ఉచిత న్యాయ సహాయం కోసం 181, చైల్డ్‌లైన్ హెల్ప్‌లైన్ నంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్‌లైన్ నంబర్ 14456 తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కర్నూలు జిల్లా న్యాయ సేవాసాధికారం సంస్థ , గ్రామీణ ఉపాధి హామి పథకం, ఐటిడిఎ, జిల్లా స్త్రీ, శిశుసంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, కమ్యునిటి డెవలప్మెంట్ సొసైటి ఆధ్వర్యంలో స్టాల్స్‌ను ఏర్పాటు చేయగా వాటిపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పిఓ వెంకటశివప్రసాద్, ఆర్డిఓ నాగజ్యోతి, డిఎంఅడ్‌హెచ్‌ఓ వెంకటరమణ, సోషల్ వెల్ఫేర్ డిప్యూటి డైరెక్టర్ చింతామణి, డిప్యూటి సిఇఓ సుబ్బారెడ్డి, మానసిక వైద్యనిపుణులు డాక్టర్ కలిముల్ల, తహశీల్దార్ రత్నరాధిక, ఎంపిడిఓ సయ్యద్ ఉమ్మర్, సిఐలు రాము, సురేష్ కుమార్ రెడ్డి, సిడిపిఓ సూర్యకుమారి, గ్రామ సర్పంచ్ నాగలక్ష్మి, పురోహితులు, పాస్టర్లు, ఖాజీలు, వెలుగు, ఆశా వర్కర్లు, గిరిజనులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి లీలా వెంకటశేషాద్రి

## బయోకెమిస్ట్రీ విభాగంలో నూతన పరికరాలు ప్రారంభం



పరికరాలు ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్, కెఎంసి ప్రిన్సిపల్

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రి నందు బయోకెమిస్ట్రీ విభాగంలో రెండు అధునాతన డిఎక్స్‌సి 700ఏయు క్లినికల్ కెమిస్ట్రీ అనలైజర్ మిషన్లను కెఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపిలో మొట్టమొదటిసారిగా ఈ అధునాతన పరికరాలను రూ. 1కోటి20లక్షలతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంత విలువ గల మిషన్ స్టాండ్ బై కింద బ్యాక్‌మ్యాన్ కంపెనీ వారు స్పాన్సర్ చేసినట్లు తెలిపారు. హయ్యెస్ట్ ల్యాబ్ టెస్టులు బయోకెమిస్ట్రీ విభాగంలోనే చేస్తామన్నారు. పేషెంట్ల రద్దీని నియంత్రించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ మిషన్ ద్వారా పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు. వైద్య పరికరాలు అందించిన బ్యాక్‌మ్యాన్ కంపెనీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బయో కెమిస్ట్రీ హెచ్ఓడి డా. రూత్ లావణ్య, వైస్ ప్రిన్సిపల్ డా. సాయి సుధీర్, డా. సింధియా, ఇంచార్జ్ సిఎస్ఆర్ఎంఓ డా. వెంకటరమణ, అసోసియేట్ ప్రొఫెసర్ డా. శివబాల, అసోసియేట్ ప్రొఫెసర్ డా. మాధవిలత, అసిస్టెంట్ ప్రొఫెసర్ క్రిష్ణమోహన్, డా. సుధాకర్, పిజీలు, ఏపి బ్యాక్ కౌల్టర్ మేనేజర్ దీప్షిక తదితరులు పాల్గొన్నారు.

## దీక్షిత్ ఇన్నోవేటర్ ఇన్ ఎడ్యుకేషన్ అవార్డు సాధించడం గర్వకారణం




**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** కర్నూలు నుండి పి దీక్షిత్ ది ఇన్నోవేటర్ ఇన్ ఎడ్యుకేషన్ అవార్డు సాధించడం గర్వకారణమని శ్రీలక్ష్మి విద్యాసంస్థల చైర్మన్ అన్నారు. హౌస్ ఆఫ్ లార్డ్స్ బ్రిటీష్ పార్లమెంట్ యునైటెడ్ కింగ్‌డమ్ వరల్డ్ స్కూల్స్ సమ్మిట్–2025నుండి ది ఇన్నోవేటర్ ఇన్ ఎడ్యుకేషన్ క్యాటగిరిలో ఇండియా నుండి ఎంపికై బ్రిటీష్ పార్లమెంట్ హౌస్ ఆఫ్ లార్డ్ సభ్యులు లార్డ్ డానియల్, బ్రెనన్ నుండి అవార్డును అందుకుని స్వదేశానికి చేరుకన్న పి దీక్షి త్‌ను మంగళవారం శ్రీలక్ష్మి స్కూల్‌లో శ్రీలక్ష్మివిద్యాసంస్థల చైర్మన్, ఆర్‌విపిఎస్ రాష్ట్ర అధ్య క్షులు రవికుమార్, ఆర్‌హెచ్‌పిఎస్ అధ్యక్షులు మాదాసి మాదారి కురువ సుంకన్న, జిల్లా అధ్యక్ష లుఉ అశోక్‌లు ఘనంగా సత్కరించారు. సర్వేపల్లి విద్యాసంస్థల అధినేత పి శేషన్న, నాయకులు మాదాసి–మాదారి కురువ భరత్ కుమార్, రాము, మహేష్, రాజశేఖర్ తదితరులున్నారు.

## కార్పొరేషన్‌లో ఇద్దరు ఉద్యోగులకు మెమోలు

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** కమీషనర్ బంగ్లాకు ఎదురుగా సెట్ బ్యాక్స్ లేకుండా ఒక నిర్మాణం జరుగుతుంది. ఆ నిర్మాణం గురించి ఐదు రోజుల ముందు కమీషనర్ విశ్వనాథ్ టౌన్ ప్లానింగ్ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అయినా ఇప్పటికీ ఆ నిర్మాణ పనులు అలాగే జరుగుతుండడంతో మంగళవారం సంబంధిత బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ కాసీం, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శి సోహెల్ జాకీర్‌లకు మెమోలు జారీ చేశారు. రెండ్రోజులలోపు సమాధానం లిఖితపూర్వకంగా ఇవ్వాలని ఆదేశించారు.

## వినాయక చవితిని మూడు రోజులు జరుపుకోవాలి- ఎస్.ఐ



ఎస్.ఐ. చిరంజీవి

**గూడూరు మేజర్ న్యూస్:** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గూడూరు పట్టణంలో వినా యక చవితి పండుగను మూడు రోజులపాటు జరుపుకోవాలని మంగళవారం ఎస్సై చిరంజీవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గూడూరు పట్టణంలో వినాయక చవితి పండుగను గత కొన్నేళ్లుగా నిర్వాహకులు మూడు రోజులపాటు జరుపుకుంటూ వస్తున్నారన్నారు. అయితే ఈ ఏడాది వినాయక పండుగ సంబరాలను ఐదు రోజులపాటు జరుపుకుంటామని నిర్వాకులు తన దృష్టికి తీసుకొని రావడం జరిగిందన్నారు. కావున వినాయక కమిటీ నిర్వాహకులు పోలీసు సిబ్బందికి సహకరించి మూడు రోజులపాటు వినాయక ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. వినాయక నిమజ్జనానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా జరిగేందుకు అవసరమైన పోలీసు సిబ్బందిని జిల్లా అధికారులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కావున వినాయక మండపాల కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, ప్రజలు, పోలీసులకు సహకరించి మూడు రోజులపాటు ఉత్సవాలను జరుపుకునే విధంగా దృష్టి పెట్టాలని ఆయన కోరారు.

# గోమయ గణపతి ప్రతిమలు పంపిణీ



**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** పట్టణంలోని విశ్వరూప నగర్ నందు వినాయక చవితి సందర్భంగా మంగళవారం గోమయంతో తయారు చేయబడిన గణపతి ప్రతిమలను వేద నేచురల్స్ గవ్య సిద్ధ డాక్టర్ మైత్రేయి మంగళవారం పంపిణీ చేశారు .గోమయ గణపతి లను పూజించడం వలన పుణ్యప్రదం మరియు పర్యావరణ హితమని తెలియజేశారు.వివరాలకు8500492231 సెల్ నెంబర్ ను సంప్రదించాలని ఆమె తెలిపారు.




**వినాయక చవితి సందర్భంగా గణపతి విగ్రహాలు పంపిణీ :** వినాయక చవితి పండగ సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలో మంగళవారం గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి అధ్యక్షుడు మరియు ఆళ్లగడ్డ గణేష్ ఉత్సవ కేంద్ర సమితి అధ్యక్షుడు ఆవుల విజయభాస్కర్ రెడ్డి తన సొంత ఖర్చులతో1000 మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదినీలకంఠం,ప్రధాన కార్యదర్శి పుల్లయ్య ,కోశాధికారి దామోదర్ రెడ్డి, విశ్వకర్మ రామాచారి, నాగరాజు ,ఆంజనేయులు, ప్రసాదు సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రీడా దినోత్సవం



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** క్రీడా దినోత్సవం చాగలమర్రి బాలుర ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయ బృందం వర్సెస్ టెన్త్ క్లాస్ స్టూడెంట్స్ మధ్య క్రికెట్ పోటీ నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు జీవయ్య ఆధ్వర్యంలో ముఖ్య అతిథి ఎంఇఓ న్యామతుల్లాప్రారంభించారు.ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఐడి కృష్ణ శాస్త్రి, సీనియర్ ఉపాధ్యాయులు మహబూబ్ బాషా పి.డి శ్రీనాథరెడ్డి పాల్గొన్నారు.

# నిమజ్జనం ఘాట్ పరిశీలన


ఘాట్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్‌న్యూస్ :** పట్టణ సమీపంలో ఉన్న ఎల్ఎల్‌సి కాలువ వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జనం ఘాట్‌ను మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి మంగళవారం పరిశీలించారు. వినాయక చవితి సందర్భంగా పట్టణంలో మూడో రోజు జరిగే నిమజ్జనం ఏర్పాట్లును పర్యవేక్షించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. డిఈ నీరజ, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** పట్టణంలోని శ్రీశ్రీనివాస అగ్రో ఏజెన్సీస్, శ్రీలక్ష్మిదత్త వెంకటేశ్వర ఫర్టిలైజర్స్, ధరణి ఫర్టిలైజర్స్, శ్రీసాయికృష్ణ ఫర్టిలైజర్స్ ఎరువుల దుకాణాలను మంగళవారం పత్తికొండ ఏడిఏ ఏ.మోహన్‌విజయ్‌కుమార్, వెల్దుర్తి తహశీల్దార్ సి.చంద్రశేఖర్‌వర్మ, మండల వ్యవసాయశాఖాధికారి ఆర్.అక్బర్‌భాషా, వెల్దుర్తి ఏఎస్సై జె .బాలకృష్ణలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా ఎరువులకు ఈపాస్ మిషన్ల ద్వారా రైతు ఆధార్ అనుసంధానంలో విక్రయించాలని ఆదేశించారు. ఎరువులను కృత్రిమ కొరత సృష్టిస్తే అటువంటి డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూరియా అవసరమైన రైతులకు ఇబ్బంది లేకుండా ఎరువుల డీలర్లు పంపిణీ చేయాలని ఆదేశించారు. మండలంలో రైతులకు పంటసాగు విస్తీర్ణానికి తగ్గట్టుగా తగినంత యూరియా నిల్వలు మండలంలో ఉన్నాయన్నారు.

సూర్య
www.suryaa.com

# గ్రామగ్రామానా కొలువుదీరనున్న గణనాథులు

- మండపాలను సిద్ధం చేసిన నిర్వాహకులు
- పట్టణంలో 5 రోజులు, పల్లెలో 3రోజులు
- పూజలందుకోనున్న వినాయకుడు


అమ్మకానికి సిద్ధంగా ఉన్న మట్టి వినాయకులు

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బనగానపల్లె పట్టణ, మండల పరిధిలో వినాయక చవితి సందర్భంగా ఇప్పటికే మండపాలను సిద్ధం చేశారు. విఘ్నాలను తొలగించే వినాయకుడి పూజలకు రంగురంగుల విద్యుత్ దీపాలంకరణతో కళ్లు చెదిరే మండపాలతో యువకుల కోలాటాల మధ్య ఆయా కమిటీల ఆధ్వర్యంలో గణనాధులను ఏర్పాటు చేసుకున్నారు. బనగానపల్లె పట్టణంలో మట్టి వినాయకులకు ప్రాధాన్యమిస్తూ మట్టి వినాయక విగ్రహాలను మండపాలలో కూర్చోబెట్టడానికి మండపాలను సిద్ధం చేశారు. నా ఆరోగ్యం నా బనగానపల్లె కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ సూచనల మేరకు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను తగ్గించి మట్టితో చేసిన వినాయకులను పూజించనున్నారు. పర్యావరణ పరిరక్షణకు బనగానపల్లె పట్టణ వాసులు ప్రాధాన్యం ఇస్తున్నారు. అందులో భాగంగానే వారి గృహాల్లో పూజలు నిర్వహించుకోవడానికి మట్టితో చేసిన గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఆయా మండపాలకు విద్యుత్‌శాఖ అధికారులు ఉచిత విద్యుత్‌ను అందజేయడం జరిగిింది. మంగళవారంనాడు బనగానపల్లె పట్టణంలో వినాయకుడి పూజా సామాగ్రి కొనుగోలు చేయడానికి వచ్చిన భక్తులతో రద్దీ సంతరించుకుంది. ఈ నెల 31వ తేదీన వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని బనగానపల్లె ప్రజలు నిర్వహించనున్నారు.


అమ్మకానికి సిద్ధంగా ఉన్న పూజా సామాగ్రి

# హత్య కేసులో ముద్దాయికి జీవిత ఖైదు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నన్నూరు గ్రామానికి చెందిన రౌడీషీటర్ బోయ శివ అనే ముద్దాయికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి కబర్ధి జీవిత ఖైదు, రూ. 5వేలు జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పునిచ్చారు. కర్నూలుజిల్లా ఓర్వకల్లు పోలీస్‌స్టేషన్ పరిధిలోని నన్నూరు గ్రామానికి చెందిన రౌడీషీటర్ బోయ తోట శివ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ అంజామ్‌ఖాన్ సలాంబాషా అనే వ్యక్తిని 2017 నన్నూరులోని టీ హోటల్ వద్ద కత్తితో అతిదారుణంగా హత్య చేసిన కేసులో ముద్దాయిని అప్పటి ఓర్వకల్లు ఎస్ఐ, ప్రస్తుత కర్నూలు రూరల్ సిఐగా ఉన్న చంద్రబాబునాయుడు కేసు నమోదు సరైన సాక్ష్యాధారాలు కోర్టుకు అందించడంతో వీటిపై విచారణ జరిగింది. ఈ విచారణలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటరామిరెడ్డి ప్రాసిక్యూషన్ తరుపున వాదించి ముద్దాయికి శిక్ష పడేలా చేశారు. కేసు పూర్వాపరాలు విన్న జిల్లా జడ్జి కబర్ధి బోయ శివపై నేరం రుజువు కావడంతో ముద్దాయికి జీవిత ఖైదుతో పాటు రూ. 5వేలు జరిమానా విధించడం జరిగింది. శిక్ష పడడంతో కీలకపాత్ర వహించిన కర్నూలు డిఎస్పీ జె బాబు ప్రసాద్, సిఐ చంద్రబాబునాయుడు, ఓర్వకల్లు ఎస్ఐ యు సునీల్ కుమార్, సాక్ష్యాలను కోర్టు ముందు హాజరు పరిచిన కానిస్టేబుల్ మద్దిలేటి, నాగరాజు, శివప్రసాద్‌లను ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు.


ముద్దాయిని జైలుకు తరలిస్తున్న పోలీసులు

# డీజే నిర్వహిస్తే వారిపై చర్యలు తప్పవు తప్పవు..

**తుగ్గలి,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఈనెల27వ తేదీ గణేష్ ఉత్సవాలకు పోలీసులు అనుమతి తీసుకున్నవారు, నియమ నిబంధనలు,తప్పనిసరిగా పాటించాలి. సీఐ పులి శేఖర్ గౌడ్. పేర్కొన్నారు. ఈ సందర్భంగా తుగ్గలి లో ఏర్పాటు చేసిన పిఎస్ కమిటీ మీటింగ్‌లో సీఐపులిశేఖర్ మాట్లాడుతూ.. వినాయక పూజలు నిర్వహించే సమయంలో రహదారులకు అడ్డంగా ఏర్పాటు చేయకూడదని తెలిపారు. విగ్రహాల వద్ద రాత్రులు ఒకరు ఉండాలని తెలిపారు. అలాగే విద్యుత్ శాఖ వారి అనుమతి కూడా తీసుకోవాలన్నారు. నిమజ్జనం ఎక్కడ ఏ తేదీ చేస్తారు. పోలీస్ వారికి తెలియజేయాలన్నారు. విగ్రహాల వద్ద అనుమతి లేకుండా డీజేలు ఏర్పాటు చేస్తే వాటిని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలిస్తామన్నారు. అలాగే ఊరేగింపు సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా చూడాలన్నారు, మండపాల వద్ద టపాసులను సామాగ్రిని ఉంచరాదు, మండపాలు వద్ద కరెంటు పోయిన ఇబ్బంది లేకుండా ఎమర్జెన్సీ ల్యాంప్ అందుబాటులో ఉంచుకోవాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి ఎస్సై బాల నరసింహులు, పోలీస్ సిబ్బంది, వివిధ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# డోన్ లో డామినేషన్ కల్చర్

**-మొన్న చికెన్ ,నేడు గార్మెంట్స్.. -తెరపైకి స్థానికేతర వివాదం..**

**డోన్ రూరల్ మేజర్ న్యూస్ :** ఇటీవల కాలంలో డోన్‌లో స్థానికేతర వ్యాపారుల పై బెదిరింపులకు దిగే విష సంస్కృతి పురుడుపోసుకుంటుంది.నూతనంగా పట్టణంలో నెలకొంటున్న కొన్ని స్థానికేతర వ్యాపార సంస్థలపై ఏళ్ళ తరబడి వ్యాపారాలు నిర్వహిస్తున్న కొంతమంది వ్యాపారస్తులు అసోసియేషన్ పేరుతోబెదిరింపులకు దిగుతున్నారు.తాము చెప్పిన ధరలకే అమ్మకాలు జరపాలని లేకపోతే కాళీ చేసి వెళ్లిపోవాలంటూ హుకుం జారిచేస్తున్నారు. ప్రజలకు అందుబాటు ధరలతో విక్రయాలు సాగించి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని చూస్తున్న నూతన వ్యాపారస్తుల వైఖరి పట్టణానికి చెందిన కొంతమందికి మింగుడుపడడం లేదు. తాము పెట్టిందే రేటు అనే రీతిన సాగే తమ వ్యాపారాలకు ఎక్కడ గండి పడుతుందోనని వారు బరితెగిస్తున్నారు.ఇటీవల చికెన్ తక్కువ ధరకు విక్రయిస్తున్న ఓ వ్యాపార సంస్థ పై చికెన్ సిండికేట్ బెదిరింపులకు దిగడం వివాదాస్పదమైంది.

**దానిపై స్పందించిన పోలీసులు :** ఎవరి వ్యాపారాలు వారి ఇష్టం ఈ తరహా బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలపడంతో వివాదం సద్దుమణిగింది.ఆ అంశం మరువక ముందే పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కేరళకు చెందిన కె.కె.మేన్స్ వరల్డ్ గార్మెంట్ షాప్ పై కూడా పట్టణంలోని గార్మెంట్స్ వ్యాపారులు అసోసియేషన్ పేరుతో బెదిరింపులకు దిగారు.స్థానికేతరులు తమ అనుమతి లేకుండా ఎలా షాప్ పెడతారంటూ వారిని దబాయించారు. స్థానికేతారులను తాము షాప్ పెట్టనివ్వమని వ్యాపారాలు తాము మాత్రమే చేసుకోవాలని తేల్చిచెప్పారు.పది రోజుల్లో షాప్ తీసివేయాలని లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఉన్న వారి ఔట్ లెట్‌లు సైతం ఇబ్బందుల్లో పడతాయని అల్టిమేటం జారీ చేశారు. ఎన్నడూ లేని విదంగా స్థానికేతర అంశం తెరపైకి రావడం వ్యాపారవర్గాలలో సరికొత్త వివాదాలకు కారణమవుతుంది.అధికారులు ,పాలకులు సదరు అంశంపై దృష్టి సారించి వివాదాలకుతావులేకుండాచూడాలనిపట్టణప్రజలు కోరుతున్నారు.

రహదారుల విస్తరణ పనులు

# త్వరలో ప్రారంభం

**కర్నూలు(కెఎంసి), మేజర్‌న్యూస్ :** నగరంలోని రహదారుల విస్తరణ పనులను త్వరలో ప్రారంభించాలని కమీషనర్ పి విశ్వనాథ్ పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉస్మానియా కాలేజీ వద్ద విస్తరణ పనులు చేపట్టాల్సిన రహదారినిపరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిడ్స్ వరల్డ్ కూడలి నుండి బుధవారం పేట బ్రిడ్జి వరకు మాస్టర్‌ప్లాన్ ప్రకారం రహదారి విస్తరణ చేపట్టాల్సి ఉందన్నారు. ఇందుకోసం ఆస్తి ప్రభావిత యజమానులకు పరిహారం అందిస్తామన్నారు. 740మీటర్ల పొడవులో జరుగుతున్న పనులకు గాను 183మంది యజమానుల ఆస్తులు ప్రభావితం అవుతాయన్నారు. నగర అభివృద్ధి కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. పరిహారం త్వరగా అందిస్తామన్నారు. సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు మధుగోపాల్, ఎం అశ్రఫ్ పాల్గొన్నారు.


# మండలంలో స్వామిత్వకార్యక్రమం ప్రారంభం

**గ్రామీణ ప్రజల ఆస్తులకు ధ్రువపత్రాలు..ఎంపీడీవో**



**పాములపాడు మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం 'స్వామిత్వ' (సర్వే ఆఫ్ విలేజస్ అబాది అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రొవైజ్డ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియాస్) కార్యక్రమానికి మండలంలోని పాములపాడు మిట్ట కందాల చెలిమిళ్ళ వానాల మద్దూరు భానుముక్కల గ్రామాలలో మంగళవారం ప్రారంభించినట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1921 సంబంధించి ఆస్తుల సిపిఎం వివరాలు సేకరించి కొలతలు వేయడానికి మూడు ప్రత్యేక టీమ్లను ఏర్పాటు చేశామన్నారు ఈ సర్వే పూర్తయితే గ్రామాల్లోని ప్రజలకు తమ ఆస్తులు, భవనాలకు సంబంధించిన వివరాలు పక్కాగాఉంటాయి. మరోవైపు రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వ ఖజానాకు ఆదాయమూ వస్తుంది. వీటన్నింటితోపాటు కచ్చితమైన హద్దులునిర్ణయించడంతోచాలావరకు వివాదాలు, చట్టపరమైన కేసులూ తగ్గుతాయి అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలన్నీ గతంలో చాలావరకు గ్రామకంఠంగా అధికారులు నమోదు చేశారు. దీంతో గృహాలు నిర్మించుకున్నా.. రికార్డుల్లో మాత్రం అదే వివరాలు ఉంచేవారని.దీంతో ఇళ్లు, భవనాలు అమ్ముకోవాలన్నా, కొనుగోలు చేయాలన్నా సమస్యలు ఎదురయ్యేవి. వారసుల పేర్లపై బదలాయింపు చాలాకష్టంగా మారేటి. ఇలాంటి వాటికి చెక్ పెట్టాలని కేంద్రప్రభుత్వం స్వామిత్వ మొదలుపెట్టింది. అధికారులుఆయా గ్రామాల సరిహద్దులు గుర్తిస్తుంది. అనంతరం చెరువులను, పాఠశాలలను, రహదారులను, పార్కులను, దేవాలయాలను, అంగన్వాడీ కేంద్రాలను, ప్రభుత్వ కార్యాలయాలను, ఆరోగ్య కేంద్రాలను సర్వే చేస్తారని తద్వారా ప్రభుత్వ ఆస్తులపై పూర్తి స్పష్టత వస్తుంది. ఆ తర్వాత ప్రజల గృహాలకు హద్దులు నిర్ణయించబడతాయని పంచాయతీ కార్యదర్శి డిజిటల్ అసిస్టెంట్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సర్వేలు పాల్గొని సర్వే పాల్గొని వివరాలు ఆన్లైన్ చేస్తారని వివరించారు ఈ ఓ ఆర్ డి సులోచన పంచాయతీ కార్యదర్శి శాంతి కుమార్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కూరగాయల రైతులకు కొత్త రక్షణ కవచం బేయర్ 'కామలస్'




**కర్నూలు మేజర్ న్యూస్ :** రైతులు ఎక్కువగా ఎదుర్కొనే సమస్యల్లో ఆకు, కాయ తొలిచే మరియు రసం పీల్చే కీటకాల ముట్టడి ఒకటి. ఈ కీటకాలదాడి వల్ల పంట దిగుబడి మాత్రమే కాదు, నాణ్యత కూడా తీవ్రంగా ప్రభావితమవుతుంది. ఇప్పటికే ఉన్న మందుల ప్రభావం తగ్గిపోతుండటంతో,తరచూస్ప్రే చేయాల్సి రావడం రైతులపై ఆర్థికభారం పెంచుతుంది. ఈ సమస్యకు పరిష్కారంగా బేయర్ కంపెనీ 'కామలస్' అనే వినూత్న క్రిమిసంహారకాన్ని మార్కెట్లోకి తీసుకు వస్తోంది. ఈ ఉత్పత్తి మొక్కనువేర్లు,ఆకుల ద్వారా లోపల నుంచి రక్షించడం ద్వారా దీర్ఘకాలిక భద్రతను ఇస్తుంది. అంతేకాదు, ప్రయోజనకర కీట కాలపై ప్రభావం తగ్గించటంతో పాటు సమగ్ర సస్య రక్షణవిధానాలకు అనుకూలంగా ఉంటుంది.పంటల ప్రారంభ దశలలోఉపయోగించినప్పుడు టమోటా, వంకాయ, మిరపకాయ, క్యాబేజీ, బెండకాయ రైతులకు ఇది విశేష ఫలితాలు ఇస్తుందని పరిశోధనలు సూచిస్తు న్నాయి. అధిక నాణ్యత గల సర్ఫ్యాక్టెంట్ కలిపి వాడితే, వర్షాకాలం లాంటి కఠిన వాతావరణ పరిస్థితుల్లో కూడా ఇది సమర్థంగా పనిచేస్తుంది.ఈ సందర్భంగా బేయర్ క్రాప్ సైన్స్ కమర్షియల్ లీడ్ మోహన్ బాబు మాట్లాడుతూ "కామలస్ వంటి ఉత్పత్తులు రైతులకు కొత్త ఆశలు ఇస్తాయి. దేశీయ వినియోగానికి, అంతర్జా తీయ ఎగుమతులకు కూరగాయల నాణ్యతను పెంచడ ం ద్వారా ఆర్థిక వ్యవస్థకు మేలు జరుగుతుంది" అని చెప్పారు.రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఈ మందు 150 మి.లీ., 300 మి.లీ. ప్యాక్లలో లభ్యం కానుంది.

# కర్నూలు రేంజ్‌లో 11మంది సిఐలకు స్థాన చలనం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు రేంజ్‌లోని ఉమ్మడి కర్నూలు, కడప జిల్లాల్లో 11మంది సిఐలకు స్థాన చలనం కల్పిస్తున్నట్లు డిఐజి కోయ ప్రవీణ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కర్నూలు డిటిసిలో పనిచేస్తున్న టి అబ్దుల్ గౌస్‌ను ఆదోని ట్రాఫిక్ పిఎస్‌కు, ఆదోని ట్రాఫిక్‌లో పనిచేస్తున్న జె రమేష్ కుమార్‌ను కర్నూలు సిసిఎస్ త్రీకి, కర్నూలు సిసిఎస్ త్రీలో పనిచేస్తున్న జి ఇబ్రహీంను డిటిసి కర్నూలుకు బదిలీ చేశారు. వీరితో పాటు మరో 8మందిని కూడా అనంతపరం, కడప జిల్లాలకు బదిలీ చేశారు. బదిలీ అయిన వారు వెంటనే తమకు కేటాయించిన పోలీస్‌స్టేషన్లలో బాధ్యతలు చేపట్టాలని ఆయన కోరారు.

# ఎక్సైజ్ అధికారుల తనిఖీల్లో పట్టుబడ్డ ఎరువులు

- ★ 103 సంచుల ఎరువులు పట్టివేత
- ★ ఎమ్మిగనూరు వీరబ్రహ్మేంద్రే దుకాణంలో సీజ్


పంచనామ చేస్తున్న దృశ్యం

**మంత్రాలయం రూరల్/ ఎమ్మిగనూరు టౌన్ , మేజర్‌న్యూస్ :** నందవరం రైతుల పేరున ఎమ్మిగనూరు పట్టణంలోని ఎరువుల దుకాణవ్యాపారి కర్ణాటక ప్రాంతానికి యురియా, కాంప్లేక్స్ ఎరువులను రవాణా చేస్తూ మాధవరం చెక్ పోస్టు దగ్గర ఎక్సైజ్ అధికారులకు పట్టుబడ్డారు. సీఐ ప్రసాద్‌రావు, ఇన్‌చార్జి ఎస్ఐ శ్రీనివాసులు ఎరువులు వెళుతున్న విషయాన్ని గుర్తించి సోమవారం అర్ధరాత్రి డిసిఎం లారీని తనిఖీ చేశారు. ఇందులో అక్రమ ఎరువులు రవాణా అవుతున్నాయని గమనించి పంచనామా నిర్వహించారు. అనంతరం ఎమ్మిగనూరు వ్యవసాయ శాఖ ఏడిఏ మహ్మద్ ఖాద్రీలకు అప్పగించారు. వారికి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నివేది అందించిన ప్రకారం 5.175 మెట్రిక్ టన్నుల యురియా, 10.26.26,19.19.19 కాంప్లేక్స్ ఎరువులతో పాటు 1.25 లక్షల విలువైన గ్రానువల్స్ పట్టుకునట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి ఎమ్మిగనూరు పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర ట్రెడర్స్ యజమాని నాగేష్‌పై కేను నమోదు చేయడమే కాక దుకాణంలో వున్న 65 బస్తాల యురియాతో పాటు డిఏపిని స్వాధీన పరుచుకొని 6ఏ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# స్త్రీ శక్తి పథకంపై మహిళల సాధికారతకు వేదిక

**ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి**

**డోన్, మేజర్‌న్యూస్ః** స్త్రీశక్తి పథకంతో మహిళల సాధికారతకు వేదికగా నిలుస్తుందని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఈనెల 28వ తేది గురువారం నిర్వహించబోయే సూపర్ సిక్స్....సూపర్ హిట్ కార్యక్రమంలో భాగంగా స్త్రీశక్తి పథకంపై మహిళలతో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే కోట్ల అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయం నందు మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం మహిళల సాధికారతకు బలమైన వేదికగా నిలుస్తుందన్నారు. కావున ర్యాలీకి మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కోట్ల పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల

# మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ


ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను అందిస్తున్న దృశ్యం

**గూడూరు మేజర్ న్యూస్:** గూడూరు పట్టణంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు 100 మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ కార్యక్రమం జరిగింది. మంగళవారం స్థానిక బస్టాండ్ ఆవరణలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జింకల కుమార్, ఉపాధ్యక్షుడు పైగేరి నగరత్నారావు చేతుల మీదుగా భక్తులకు ఉచితంగా వినాయక విగ్రహాలను అందజేశారు. విగ్రహాలను తీసుకున్న భక్తులు ఆనందం వ్యక్తం చేస్తూ, గణనాథుని పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తామనితెలిపారు.అధ్యక్షుడు జింకల కుమార్ మాట్లాడుతూ భక్తులందరూ గణనాథుని పూజలను ఆధ్యాత్మిక భక్తి, శ్రద్ధలతో జరపాలని దేశ స్వాతంత్ర సమపార్జనులు వినాయక చవితి ఉత్సవాలు సమాజాన్ని సంఘటితం చేసి దేశభక్తిని ప్రేరేపించాయన్నారు. అటువంటి దేశభక్తిని పునికిపుచ్చుకొని నేటి యువతరం బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ నాయుడు, నవీన్,హరి,ఆనంద్, భరత్, పాల్గొన్నారు.

# సర్దుబాటు కై సతమతం.. యూరియా పై తేలని లెక్కలు..

**అధికారుల తర్జన భర్జన..**

**డోన్ రూరల్ మేజర్ న్యూస్ :** డోన్ డిసిఎంఎస్ గోదాంలోని డెబ్బై టన్నుల యూరియా నిల్వల లెక్కలు తేల్చేందుకు అధికారులు తర్జన బర్జన పడుతున్నారు.డిసిఎంఎస్ జిల్లా మేనేజర్ రాజేష్,డోన్ మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరెడ్డిలు మంగళవారం ఈ పాస్ ఐఎఫ్ఎస్సి,మ్యానువల్ రికార్డులను పరిశీలించారు. అయినప్పటికీ రెండింటి మధ్య వ్యత్యాసాలు చోటుచేసుకున్నాయి.అంతే కాకుండా ఒకే ఇన్వాయిస్ నెంబర్ తో నాలుగు విడతలుగా వచ్చిన స్టాక్‌ను విక్రయించడంపై అధికారులు సమాధానం దాటవేశారు.ఒక్కో రైతుకు రెండు లేక మూడు బస్తాలు ఇవ్వాల్సి ఉన్నా ఒక్కో రైతుకు పదహైదు బస్తాల చొప్పున ఈ పాస్ విక్రయాలు నమోదు కావడం కూడా పలు సందేహాలకు తావిస్తోంది.యూరియా విక్రయాలు జరిగి ఇరవై రోజులైనా లెక్కలు సరి లేక పోవడం అధికారుల నిర్లక్ష్య వైఖరి ని తెలియచేస్తుంది.క్షేత్ర స్థాయి లో విచారణ చేసి వివరణ చెబుతామని ఉన్నతాధికారులకు స్థానిక అధికారులు లిఖిత పూర్వకంగా తెలిపారు.

# ఆళ్లగడ్డ లో పర్యావరణ హిత ఏకో ఫ్రెండ్లీ గణేశ్ విగ్రహాలు పంపిణీ


విగ్రహాలు పంపిణీ చేస్తున్న డిఎస్పి ప్రమోద్

**ఆళ్లగడ్డ, మేయర్ న్యూస్ :** నంద్యాల పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ నాలుగు రోడ్ల కూడలి వద్ద ఆళ్లగడ్డ డీఎస్పీ కె.ప్రమోద్ 100 కుటుంబాలకు ఎకో ఫ్రెండ్లీ గణేశ్ విగ్రహాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గణేశ్ ఉత్సవాలను పర్యావరణ హితంగా జరుపుకోవాలన్నారు. కాలుష్యాన్ని నివారించి సుస్థిరమైన ఉత్సవ సంస్కృతి ఏర్పరుచుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ టౌన్ సిఐ యుగంధర్, ఎస్ఐలు జయప్ప, నగీనా మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని మంగళవారం నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీరామ డిజిటల్ యజమాని,లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు చంద్రమోహన్ సౌజన్యంతో మట్టి వినాయక విగ్రహల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు,కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర రెడ్డిల నిర్వహణలో బాలాజీ కాంప్లెక్స్ లో శ్రీరామ డిజిటల్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఐ ఏమ్ ఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు మట్టి విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వంటి వాటి స్థానంలో మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని,మట్టి వినాయక విగ్రహాల పంపిణీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో విగ్రహాల దాత చందా చంద్రమోహన్ , లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సోమేసుల నాగరాజు,కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి లయన్స్ క్లబ్ సభ్యులు ఎంపీవి రమణయ్య, శిరిగిరి రమేష్, పోసిన సుబ్బారావు,మామిళ్ల నాగరాజు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పంపిణీ చేసిన రామ్‌కో పరిశ్రమ


మట్టి వినాయకులను అందజేస్తున్న దృశ్యం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** వినాయక చవితి సందర్భంగా రామ్‌కో సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం 200 మట్టి వినాయక విగ్రహాలను ఉద్యోగులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. మట్టి వినాయక విగ్రహాలను ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను తగ్గించి మట్టితో చేసిన వినాయకులను పూజించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు కొలిమిగుండ్ల పట్టణ వాసులు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అందులో భాగంగానే రామ్‌కో సిమెంట్ పరిశ్రమ ఉద్యోగులకు పూజలు నిర్వహించుకోవడానికి మట్టితో చేసిన గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు.



# కన్నీరు పెడుతున్న ఉల్లి రైతు..!

- కన్నెత్తి చూడని కొనుగోలుదారులు
- మూడురోజులుగా మార్కెట్‌లోనే రైతుల నిరీక్షణ
- బస్తా ఉల్లి రూ.100లకు అడుగుతున్న వైనం..
- ఆత్మహత్యలే శరణ్యమంటున్న రైతన్నలు

**కర్నూలు జడ్పి, మేజర్‌న్యూస్ :** ఉల్లి రైతు కంట కన్నీరు పెడుతున్నారు. ఉల్లి చేసిన మేలు తల్లి చేయదనే నమ్మకంతో రైతులు ఉల్లిపంటను సాగు చేస్తే అప్పులే మిగులుస్తుంది. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మార్కెట్‌కు తెస్తే కొనుగోలు చేసే వారు లేక 3 రోజులుగా కాపలా కాస్తున్న పరిస్థితి నెలకొంది. వచ్చిన వ్యాపారులు కూడా సరుకు నాసిరకం ఉందని, కుళ్లు వచ్చిందని టెండర్ రాయడం లేదు. దీంతో రైతులు దిక్కుతోచక తమ బాధను ఎవరికి చెప్పుకోవాలో తెలియక బోరున విలపిస్తున్నారు. పంట సాగు కోసం తెచ్చిన అప్పులు తీర్చేదెలా అని ఆందోళన చెందుతున్నారు. అప్పు ఇచ్చిన వారికి సమాధానం ఏం చెప్పాలో తెలియక ఆత్మహత్యలే శరణ్యంగా మిగిలిని పరిస్థితి ఉందని ఉల్లి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తెలుగు రాష్ట్రాల్లో కర్నూలు జిల్లా ఉల్లి సాగుకు పెట్టింది పేరు. ఇక్కడి ఉల్లి తెలుగు రాష్ట్రాలే కాక దేశవ్యాప్తంగా ఎగుమతి అయ్యేది. కానీ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం విదేశాలకు ఉల్లి ఉత్ప త్తుల ఎగుమతులను నిలిపివేయడంతో కర్నూలు ఉల్లికి డిమాండ్ తగ్గింది. అంతేకాక ఇక్కడి ఉల్లి కంటే మహారాష్ట్ర ఉల్లి క్వాలిటీ బాగుండడంతో వ్యాపారులు కర్నూలు ఉల్లిని కొనుగోలు చేసేందుకు ముందుకు రావడం లేదు. దీంతో దిగుబడులంతా మార్కెట్‌లో ఉండిపోయాయి జిల్లాలో ఉల్లి సాధారణ సాగు 20,817 హెక్టార్లు కాగా, ఈ ఏడాది 15వేల హెక్టార్లలో పంట సాగు చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాకమొదలే ముందస్తు వర్షాలకు రైతులు ఉల్లిని సాగు చేశారు. దీంతో సెప్టెంబరులో పంట దిగుబడులు రావాల్సింది ఆగస్టు మొదట్లోనే చేతికొచ్చింది. దీంతో రైతులు కర్నూలు మార్కెట్‌కు పెద్ద ఎత్తున దిగుబడులు తెస్తున్నారు. కానీ ఇక్కడికి వస్తే కనీసం ట్రాన్స్‌పోర్టు ఖర్చు కూడా వచ్చేలా ధరలు పలకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంత సరుకు మాత్రమే కొనుగోలు చేసి నాసిరకం ఉందని వదిలేసి వెళుతున్నారని వాపోతున్నారు. కనీసం ఉల్లి బస్తా రూ.1000లకు కొనుగోలు చేస్తే కానీ తమ ఖర్చులు ఎల్లవని చెబుతున్నా రూ.100లకు ఇస్తే ఇవ్వడి లేదంటే మాకు వద్దు అంటూక వ్యాపారులు మొహం చాటేసి వెళ్లిపోతున్న పరిస్థితి ఉంది. దీంతో రైతులు దిక్కుతోచక సరుకును మార్కెట్‌లో వదిలేసి వెళ్లే పరిస్థితి నెలకొంది. మంగళవారం కర్నూలు మార్కెట్‌యార్డుకు 18,646బస్తాలు ఉల్లి వచ్చింది. ఇందులో గరిష్టంగా రూ.1290లు, కనిష్టం రూ.511లు పలుకగా మద్యరకం రూ.855లతో వ్యాపారులు కొనుగోలు చేశారు. ఉల్లి ఒక ఎకరా సాగు చేయాలంటే రైతుకు రూ.లక్ష వరకు ఖర్చు వస్తుంది. పొలం దుక్కి మొదలు పంట చేతికొచ్చే వరకు ప్రతీది అప్పు చేసి పంట సాగు చేస్తున్నారు. ఎకరా దుక్కికి రూ.5వేలు, నారుకు రూ.10వేలు, నాటుకు రూ.20వేలు, భూమి మందుకు రూ.20వేలు, స్ప్రే మందులకు రూ.10వేలు, కలుపులకు రూ.10వేలు, కోతకు రూ.15వేలు, ట్రాన్స్‌పోర్టుకు రూ.10లు ఇలా అన్ని ఖర్చులు కలుపుకుని దాదాపు రూ.1లక్ష వరకు పంట సాగుకు ఖర్చు అవుతుంది. ఇంతచేస్తే ఎకరాకు దాదాపు 100 నుండి 150ప్యాకెట్ల పంట దిగుబడి వస్తుంది. ఈ లెక్కను 75క్వింటాళ్లకు గాను క్వింటం రూ.200లు చొప్పున అమ్మినా రూ.15వేలకు మించి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ఈ లెక్కన ఓ ఎకరా సాగు చేస్తే రూ.75వేల అప్పు మూటగట్టుకునే పరిస్థితి ఉంది.

**ఆత్మహత్యలే శరణ్యం : రైతు చిన్నరాముడు**



ఉల్లి సాగు చేస్తే అప్పులే మిగిలాయి. ఉల్లి పంటను అమ్ముకుని ఇంటికి వెళితే అప్పు ఇచ్చిన వారు ఇంటికి వచ్చి డబ్బులు కట్టమంటే దిక్కుతోచడం లేదు. ఎకరాకు రూ.1లక్ష ఖర్చు పెడితే ఉల్లికి ధర లేక రూ.15వేలు మాత్రమే వచ్చాయి. ఈ డబ్బు ట్రాన్స్‌పోర్టుకే సరిపోతుంది. అప్పులు ఎలా తీర్చాలో తెలియడం లేదని, ఆత్మహత్యనే శరణ్యమని కోడుమూరు మండలం కల్లపరి గ్రామానికి చెందిన రైతు చిన్నరాముడు ఆవేదన వ్యక్తం చేశారు.

**గ్రేడింగ్ చేసుకుని రావాలి :**
**ఆర్ జయలక్ష్మి, మార్కెట్‌యార్డు కార్యదర్శి**

రైతులు తమ సరుకును గ్రేడింగ్ చేసుకుని తెస్తే మంచి ధర పలికే అవకాశం ఉంది. సరుకు నాసింకంగా ఉంటే ఇక్కడి వ్యాపారులు కొనుగోలు చేయడానికి ముందుకు రావడం లేదు. కావున రైతులు సరుకును గ్రేడింగ్ చేసుకుని రావాలి. ఇప్పటివరకు వచ్చిన సరుకునంతా కొనుగోలు చేసేలా వ్యాపారులతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తాం.

# సేవారంగంలో మధర్ థెరిస్సా చేసిన కృషి వెలకట్టలేనిది

– మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్



మధర్ థెరిస్సాకు పూలమాల వేస్తున్న టీజీ వెంకటేష్ తదితరులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** సేవారంగంలో మధర్ థెరిస్సా చేసిన సేవలు వెలకట్టలేనివని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్ అన్నారు. మధర్ థెరిస్సా 116వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం నగరంలోని ప్రకాష్ నగర్‌లో ఉన్న మధర్ థెరిస్సా విగ్రహానికి మధర్ థెరిస్సా జాతీయ అవార్డు గ్రహీత, జిల్లా ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ కమిటీ సభ్యుడు సురేంద్ర అభయ గిరి పిల్లలతో కలిసి టీజీ వెంకటేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ మధర్ థెరిస్సా స్ఫూర్తితో టీజీ వెంకటేష్ రాష్ట్ర టీజీ భరత్ గత 20సం॥లుగా అభయగిరిలో ఉన్న హెచ్‌ఐవి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల కోసం ప్రతి నెల ఆర్థిక సహాయాన్ని అందచేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో డాన్సర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నాలు తొలిగి విజయాలు చేకూరాలి : ఎస్పీ

- వినాయక చవితి పండు, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరుపుకోవాలి
- జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజ లకు విఘ్నాలు తొలిగి విజయాలు చేకూ రాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆకాంక్షించారు. నేడు వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మంగళ వారం జిల్లా ప్రజలు, అధికారులు, సిబ్బంది, మీడియాకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికి సకల శుభాలు కలగాలని అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలన్నారు. వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అవాంచనీయ సంఘటనలు, అపశృతులకు తావు లేకుండా, ఇతరులకు అసౌకర్యం కలగకుండా నిర్వహించుకోవాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. విగ్రహాల వద్ద తాత్కాలిక సిసి కెమెరాలు, రాత్రివేళల్లో విగ్రహాల వద్ద ఒకరిని కాపలా, పర్యవేక్షించుకునే బాధ్యత విగ్రహ ఉత్సవ కమిటీ నిర్వాహకులదేనని, ఏమైనా సంఘటనలు తలెత్తితే వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మత సామరస్యానికి కర్నూలు జిల్లా ప్రతీక అని, కుల, మత విభేదాలు లేకుండా ప్రజలందరు సోదర భావంతో ఉత్సవాలను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు.

# ఆసుపత్రి అభివృద్ధికి అందుబాటులో ఉంటాం

- రూ.6.74 కోట్ల విలువైన 128 స్లైస్ సిటీ స్కాన్ ప్రారంభం
- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్



స్కానింగ్‌ను అందచేస్తున్న దృశ్యం

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి అనునిత్యం అందుబాటులో ఉంటూ కృషి చేస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. మంగళవారం రూ.6.74కోట్ల విలువ గల 128స్లైస్ డబుల్ సిటీ స్కానింగ్ మిషన్‌ను మంత్రి టీజీ భరత్ పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లే దిశగా కృషి చేస్తానని తెలిపారు. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వారి సిఎస్‌ఆర్ ఫండ్స్ ద్వారా రూ.6.74కోట్ల విలువైన స్కానింగ్‌ను ఏర్పాటు చేయించామన్నారు. ఇటువంటి సేవలు హైదరాబాద్, ముంబై లాంటి మహానగరాల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. లక్షల సంఖ్యలో వైద్యం కోసం వచ్చే ప్రజలకు వైద్యం అందించేందుకు డాక్టర్లు, సిబ్బందికి బాగా కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి సౌకర్యాలు కల్పించడం, భవనాలు నిర్మించడం, కొత్త పరికరాలు తీసుకురావడంలో అనునిత్యం కృషి చేస్తుంటామని తెలియజేశారు. రాష్ట్రమంతా ప్రభుత్వ ఆసుపత్రులకు ఆక్సిజన్ సరఫరా క్యూబీ మీటర్ రూ.38లు చొప్పున సరఫరా చేస్తున్నారని ఈ విషయంపై హైకమాండ్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. తన సొంత ఆసుపత్రికి కేవలం రూ.12లకే ఆక్సిజన్ సరఫరా జరుగుతుందని మంత్రి తెలిపారు. ఆక్సిజన్ సరఫరా కాంట్రాక్టును రద్దు చేయడం లేదా సరఫరా ధరను తగ్గించేలా కృషి చేసి ప్రభుత్వ ధనాన్ని పొదుపు చేస్తామన్నారు. ప్రజల ఆరోగ్య రీత్య ఇంత మంచి పరికరాన్ని అందించిన పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సిటీ స్కానింగ్ రాష్ట్రంలోని 7జిల్లాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ స్కానింగ్ ద్వారా పేషెంట్‌కు కాలయాపన జరగదని ఐదు నిమిషాల్లో మంచి నాణ్యమైన పరీక్ష పూర్తవుతుందని తెలిపారు. దక్షిణ భారతదేశంలో మొట్టమొదటిసారిగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ స్కానింగ్ ఏర్పాటు చేయడంలో కృషి చేసిన, అందించిన వారిని అభినందిం చకతప్పదన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట డా.కె వెంకటేశ్వర్లు, కెఎంసి ప్రిన్సిపల్ డా. చిట్టి నరసమ్మ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ డిజిఎం శ్రీనివాస మూర్తి, పిఆర్‌ఓ శ్రీకాంత్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరాములు, ఇంచార్జ్ సిఎస్ ఆర్‌ఎంఓ డా. వెంకటరమణ, డిప్యూటీ సిఎస్ ఆర్‌ఎంఓ డా.పద్మజ, అడ్మినిస్ట్రేటర్ సిం, దూ సుబ్రమణ్యం, రేడియాలజీ హెచ్‌ఓడి డా. పద్మలత, సిబ్బంది పాల్గొన్నారు.

